జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 05 నవంబర్ 2026 పేజీలు:15



కోదాడలో టి ఎస్ డబ్ల్యూ సి గోదాంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ - అవకతవకలకు ఆస్కారం లేదు

కోదాడ టౌన్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని టీఎస్ డబ్ల్యూ సి గోదాంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ నరసింహ, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ ఉన్నతాధికారులు, తహశీల్దార్, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. - మిగతా 2 లో



విదేశీ అతిథుల వివరాల నమోదు తప్పనిసరి..

- ఫార్మ్-III ఆన్‌లైన్ నమోదు చేయాలి.

. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):

భారతదేశానికి వచ్చే విదేశీ పౌరులకు వసతి కల్పించే హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, పీజీలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోమ్ స్టేలు, ప్రైవేట్ ఇళ్ల యజమానులు ఇమ్మిగ్రేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సూచించారు. - మిగతా 2 లో

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపునకు చర్యలు చేపట్టాలి



- ఆకుపాముల జెడ్పీహెచ్ఎస్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ- ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలన.. విద్యార్థులతో ముచ్చట

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, నాణ్యమైన విద్యా బోధనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ క్రమంలో ఆకుపాముల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని సదుపాయాలు, విద్యాబోధన తీరును పరిశీలించారు. తనిఖీలో భాగంగా పాఠశాలలోని ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, వంటగదిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీ, నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. - మిగతా 2 లో

అల్మాస్‌గూడలో క్రైస్తవ యువతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- దోషులకు శిక్ష పడే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 04(ప్రజా జ్యోతి):

హైదరాబాద్‌లోని అల్మాస్‌గూడ ప్రాంతంలో క్రైస్తవ యువతులపై ఇటీవల జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ,బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ డిమాండ్ చేశారు.మహిళలపై దాడులు చేయడం అమానుషమని,ఇలాంటి ఘటనలు సమాజానికి సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఘటనకు సంబంధించిన ఫొటోలను ప్రదర్శిస్తూ ఆయన మాట్లాడారు. - మిగతా 2 లో

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

నవంబర్ 04(ప్రజా జ్యోతి):

బుధవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, వసతి సౌకర్యాలు, భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, ఎంత మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని , ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరవుతున్నారా అనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. - మిగతా 2 లో





కోదాడలో టి ఎస్ డబ్ల్యూ సి గోదాంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ – అవకతవకలకు ఆస్కారం లేదు

మొదటిపేజీ తరువాయి

వరి ధాన్యం కొనుగోలు సీజన్ నేపథ్యంలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేందుకు కలెక్టర్ ఈ తనిఖీ చేపట్టారు. గోదాంలోకి వచ్చిన ధాన్యం, బయటకు వెళ్లిన ధాన్యం, ప్రస్తుత నిల్వకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, లారీల రాకపోకల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

రికార్డుల్లో తేడా వస్తే కఠిన చర్యలు:

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... “రైతు పండించిన ప్రతి గింజకు లెక్క ఉండాలి. ధాన్యం నిలువలో, తూకంలో ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదు. బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. గోదాం నిర్వహణలో పారదర్శకత తప్పనిసరి” అని అధికారులను హెచ్చరించారు.గోదాంలో ధాన్యం తేమ శాతం, గోనె సంచుల నిల్వ, భద్రతా ఏర్పాట్ల గురించి కూడా ఆరా తీశారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మురుగు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

కార్మికుల్ని ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్:

తనిఖీ అనంతరం గోదాంలో పనిచేస్తున్న కార్మికుల వద్దకు స్వయంగా వెళ్లిన కలెక్టర్ వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి వేతనాలు, పని గంటలు, భద్రత, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.చాలా మంది కార్మికులకు లేబర్ కార్డులు లేవని తెలియడంతో వెంటనే స్పందించిన కలెక్టర్, “అర్హులైన ప్రతి కార్మికుడికి తక్షణం లేబర్ కార్డు అందించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడాలి” అని లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో గోదాం సిబ్బందిలో కలకలం రేగింది. ఈ తనిఖీ పట్ల రైతులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. మీకు ఇష్టమైన సబ్జెక్టులు ఏవి? భవిష్యత్తులో ఏం చదవాలనుకుంటున్నారని ? పాఠశాలలో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు.అనంతరం పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఈ రోజు విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత, రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, పాఠశాల సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ, మైనారిటీ అధికారి జయమ్మ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విదేశీ అతిథుల వివరాల నమోదు తప్పనిసరి..

మొదటిపేజీ తరువాయి

విదేశీ పౌరుల రాకపోకల వివరాలను నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వసతి కల్పించే వారి చట్టబద్ధమైన బాధ్యత అని స్పష్టం చేశారు.ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025లోని సెక్షన్ 8 ప్రకారం విదేశీ పౌరుల రాక, నిష్క్రమణ వివరాలను ఫార్మ్–×××(గతంలో ఫార్మ్–జ) ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. విదేశీ అతిథి వచ్చిన 24 గంటల్లోగా వివరాలను నమోదు చేసి, సంబంధిత రికార్డులను ఏడాది పాటు భద్రపరచాలని సూచించారు. ఈ నిబంధనలు వర్తించే విదేశీ పౌరులందరికీ, నాజ× కార్డుదారులు, నేపాల్, భూటాన్ పౌరులకు సంబంధించి కూడా పాటించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వసతి ప్రదాతలు ష్ట్రజూం://అఅఽఱుఅటతీ–తీశీ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, అవసరమైన వివరాలు సమర్పించి, సంబంధిత కార్యాలయం నుంచి లాగిన్ వివరాలు పొందిన అనంతరం విదేశీ అతిథుల సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.విదేశీ పౌరుల వివరాలను సకాలంలో నమోదు చేయకపోవడం, చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసా లేకుండా వసతి కల్పించడం, నకిలీ పత్రాలు వినియోగించడం, వీసా గడువు ముగిసినా దేశంలో కొనసాగడం వంటి ఉల్లంఘనలకు జరిమానాలు, క్రిమినల్ ప్రాసిక్యూషన్ సహా చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. విదేశీ పౌరులు కూడా చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసాతో పాటు వీసా నిబంధనలను పాటించాలని, నివాస చిరునామా మార్పులు, పాస్‌పోర్ట్ లేదా వీసా పోగొట్టుకున్న సందర్భాల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వసతి ప్రదాతలు, విదేశీ పౌరులు నిబంధనలపై అవగాహన పెంచుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలని ఎస్పీ కోరారు.

అల్మాస్‌గూడలో క్రైస్తవ యువతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని అల్మాస్‌గూడ,మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైస్తవ యువతులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రి,హోంశాఖ మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీని కోరారు.యువతులపై దాడి చేసి,అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మత స్వేచ్ఛను కాపాడుతామని ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తుచేశారు.మహిళల గౌరవం,మానవ హక్కులు,మత స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.బాధిత యువతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని,నిందితులను అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్‌ను కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు రెవ.డా.జలగం జేమ్స్,పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకు నాయక్, సీనియర్ పాస్టర్ జాటోత్ డేవిడ్ నాయక్, రెవ. పంది మార్క్, పాస్టర్ వి. ఫిలిప్, రెవ. టి. కిరణ్ బాబు, పాస్టర్ పెరుమాళ్ల ప్రసన్న కుమార్, పాస్టర్ ధరావత్ శాంసన్ నాయక్, పాస్టర్ తీగల డేవిడ్, అబ్రహాము తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపునకు చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, విద్యా ప్రమాణాలు, పరీక్షల సన్నద్ధత గురించి ఆరా తీశారు. విద్యార్థుల అభ్యసన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

విద్యాబోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

పాఠశాలల్లో తనిఖీల నిర్వహణలో భాగంగా ఫైనల్ ఇన్‌స్పెక్షన్ బృందంతో కలెక్టర్ సమావేశమై పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, నిర్దేశిత అభ్యసన ఫలితాలకు అనుగుణంగా పాఠాలు బోధిస్తున్నారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. బోధనాభ్యసన సామగ్రి వినియోగం, పాఠ్య ప్రణాళికలు,వార్షిక ప్రణాళికలు, ఉపాధ్యాయుల బోధనా దినచర్యల నిర్వహణను తనిఖీ చేయాలని సూచించారు.వర్క్‌షీట్ల ద్వారా విద్యార్థులకు నిరంతరం అభ్యాసం కల్పించాలని,ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమవుతూ వారి విద్యాపరమైన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల గది పైకప్పు శిథిలావస్థకు చేరి స్లాబ్ దెబ్బతిన్న విషయాన్ని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే ఎంపీడీఓకు దరఖాస్తు చేసినట్లు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విషయంలో అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.



ఉరేసుకొని విద్యార్థి మృతి







నిడమనూరు,నవంబర్ 04(ప్రజాజ్యోతి):

విద్యార్థి ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన నిడమనూరు మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వున్న మారయ్య హేమలత దంపతుల కుమారుడిని వున్న నాగరాజు మృతుడు కార్తీక్ ను (14) దత్తత తీసుకుని సాదుకుంటున్నారు. కార్తీక్ మండల కేంద్ర పరిధిలోని బిసి గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తుండగా ఇటీవల దసరా సెలవులకు ఇంటికి వచ్చి దాదాపు పాఠశాలలో ప్రారంభమైన15రోజులు కావస్తున్నా స్కూలుకు వెళ్లకపోవడంతో అతని తల్లి పాఠశాలకు వెళ్ళమని పలుమార్లు హెచ్చరించారు.మంగళవారం స్కూల్ కి వెళ్తానని చెప్పి బుధవారం మధ్యాహ్నం అయినా పాఠశాలకు వెళ్లలేదు అని మందలించగా దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కార్తీక్ బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందాడు. అనంతరం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ తరలించారు. ఈ మేరకు తల్లి హేమలత ఫిర్యాదు మేరకు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కొరడా..

ఇద్దరికి జైలు శిక్ష

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై ఏడుకొండలు....

అనంతగిరి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అనంతగిరి మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వారిని బుధవారం కోదాడ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, కేసును విచారించిన మెజిస్ట్రేట్ ఇద్దరికి ఒక్కొక్క రోజు జైలు శిక్ష విధించారు. దీంతో వారిని తదుపరి చర్యల్లో భాగంగా హుజూర్‌నగర్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా అనంతగిరి ఎస్సై ఏడుకొండలు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ప్రమాదాల నివారణే లక్ష్యంగా మండల పరిధిలో నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణించాలని ఎస్సై సూచించారు.



వేరుశనగ సాగుతో రైతులకు మేలు

వరి సాగుకు స్వస్తి పలకాలి ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

కొండమల్లేపల్లి, నవంబర్ 04(ప్రజాజ్యోతి):

మండలంలో ఎఫ్‌పీఓ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి జానకిరాములు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగుకు బదులుగా వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని, వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు.వేరుశనగ సాగులో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతో పాటు విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఎఫ్‌పీఓ సంస్థ ద్వారా విత్తనాల పంపిణీ చేపట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తులసి, ఎఫ్‌పీఓ ప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఎస్సి వర్గీకరణ అమలును స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి పాలాభిషేకం

- కౌన్సిలర్ జాలిగం విష్ణోష్

భువనగిరి,నవంబర్ 4(ప్రజాజ్యోతి)



విద్యా మరియు ఉద్యోగ నియామకాలతో పాటు ప్రమోషన్లలో వెంటనే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని జీఓ ఇవ్వడాన్ని స్వాగతిస్తూ బుధవారం ముఖ్యమంత్రి మరియు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్ర పటాలకు మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎస్సి వర్గీకరణను అమలు చేసిన మొట్ట మొదటి రాష్ట్రంగా చేసినం దుకు ముఖ్యమంత్రి కి యావత్తు దళిత ప్రజానికం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి మద్దతు తెలిపిన ప్రతి ఎమ్మెల్యేలకు ముఖ్యంగా స్థానికఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విప్ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.దీంతో ఎన్నో లక్షల మందికి మేలు జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విష్ణోష్, బొంతల నర్సింహా,ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్,నాయకులు ఎండి మజహర్,చుక్క స్వామీ, నాగారం శంకర్ బట్టు సందీప్,వస్తువుల సాయి,బొల్లేపల్లి అశోక్ శివ మహేందర్, డాకూరి ప్రకాష్ నిరంజన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దూడల నట్టల నివారణ

ఆలేరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందన పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేణుక ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి యాకుబ్ నాయక్ మాట్లాడుతూ, దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, వీటి వల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద వృద్ధి చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మొత్తం 48 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ సుదర్శన్ , వార్డ్ సభ్యులు గ్రామ కార్యదర్శి సర్వర్ నాయక్ , నరసింహ, గోపాలమిత్రలు సుధాకర్ ,శ్రీకాంత్, గోపి, గ్రామ రైతులు, పశుపోషకులు పాలుగోన్నారు .



కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

ఆలేరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సిల్వర్ సుపత్రిక కుమార్తె కళ్యాణ లక్ష్మి చెక్కును బుధవారం గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటమరాజు, పరశురాములు, మహేష్, మండల యూత్ అధ్యక్షులు బండపల్లి మహేష్,గుండెల రవి,సోములు,చందు, శ్రీకాంత్ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.



లావుడితండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోహన్ నాయక్

మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ మండలంలోని లావుడి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన అధ్యక్షుడిగా మోహన్ నాయక్ ను నియమిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోహన్ నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), మండల అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, పార్టీ ఆశయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎస్కే జిందా, శంకర్ రెడ్డి, శ్రీహరి, నూతన కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు సహాయ కార్యదర్శి లు లావుడి మోతిలాల్, దానవత్ జాను, లావుడి సుర,జగన్, రాందాస్, రామావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



వెంకన్నకు పరామర్శ

ఆలేరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొగలగాని మల్లేష్ సోదరుడు వెంకన్న పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో బ్రెయిన్ సంబంధిత చికిత్స పొందుతున్న విషయం ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలుసుకొని బుధవారం వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను సూచించారు. వారి వెంబడి కుటుంబ సభ్యులు ఉన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: - ఎస్ఐ క్రాంతి కుమార్

తుంగతుర్తి, నవంబర్ 4,(ప్రజా జ్యోతి):

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాల పట్ల పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని, అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం, ఆధార్, పాన్‌కార్డు ఇతర వివరాలు తెలపవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఏ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది రాంబాబు, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.




వీది కుక్క పిల్లకు ప్రాణం పోసిన కానిస్టేబుల్ మానవత్వం

- ఆపరేషన్ మధ్యలో గుండె పోటుకు గురైనా సి పి ఆర్ తో తిరిగి స్వహలోకి వచ్చిన కుక్కపిల్ల



కోదాడ టౌన్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణం లో కానిస్టబుల్ గా పనిచేస్తున్న బి నాగేశ్వరరావు ఇంటిముందర తల్లికుక్క చనిపోగా అనాథగా మారిన కుక్కపిల్లలను అన్నం పెడుతూ వాటి కడుపు నింపుతున్నారు. అనుకోని ప్రమాదవశాత్తు మూడు మాసాలున్న కుక్క పిల్ల వెనుక కాలు విరిగింది. తన పెంపుడు జీవి కాకపోయినా కళ్లముందు పెరుగుతున్న ప్రాణం నొప్పితో విలవిల పాడుతుంటే చూడలేక వైద్యం కోసం స్థానిక పశువైద్యశాలకు తీసుకువచ్చారు. విరిగిన కుక్క కాలును పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిర్వహించి విరిగిన ఎముకల కు రాడ్ వేసి పైనుండి ప్లేట్ బిగించారు. చిన్న వయస్సు కావడంతో మత్తు సరిగా తీసుకోక అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన కుక్కపిల్ల ప్రాణాపాయస్థితిలోకి వెళ్లింది. ఆపరేషన్ నిర్వహిస్తూనే సిపి ఆర్ ద్వారా కుక్కపిల్ల తిరిగి శ్వాసపీల్చుకునేలా శ్రమించి ఎట్టకేలకు విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ వీది కుక్క పి ల్లె కదాని వదిలేయకుండా మానవత్వంతో దానిని వైద్యశాలకు తీసుకువచ్చి ఆపరేషన్ కోసం 5 గంటలు వేచి ఉన్న కానిస్టేబుల్ నాగేశ్వరరావు మానవత్వం అభినందనీయం అన్నారు శస్త్ర చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కాంపాటి చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ

కోదాడ టౌన్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):

కోదాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి తేజశ్రీ ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికైంది. అంతేకాక ఆ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందింది. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో తేజశ్రీని కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ తో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు. తేజశ్రీ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు.



ఉద్యమకారుడు లక్ష్మణ్ మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో నివాళి

మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు,జనగామ జిల్లా బచ్చనపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ అప్పుల బాధతో మృతి చెందడం పట్ల సంతాపంగా బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద కొవ్వత్తులతో నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించక పోవడంతో, ఉద్యమకారులు ఆత్మహత్యలకు పాల్పడాల్సివస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను వెంటనే గుర్తించి ఉద్యమకారులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక గుర్తింపు కార్డులు పెన్షన్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దశరథ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్,తెలంగాణ ఉద్యమకారుడు డైమండ్ చిన్న, బీసీ జేఏసీ కోకన్వీనర్ దాశరాజు జయరాజు, సోమాజికవేత్త తెలంగాణ ఉద్యమ కారుడు ఎండి మహిమూద్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు,చీదళ్ళ సత్యనారాయణ, వేముల లింగయ్య , తడకమళ్ళ విజయ్ కుమార్,వెంపటి బాల సైదయ్య, మాన్య నాయక్, వరగాని కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



షీ టీమ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రతా పై అవగాహన

కోదాడ టౌన్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు, కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ నయా నగర్ లో గల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ



కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక దైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్



ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ హెడ్ కానిస్టేబుల్ రామయ్య,కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, మహిళా కానిస్టేబుల్ సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

41 రోజుల పాటు నిత్య అన్నదాన సేవ

- అయ్యప్ప ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు

గరిడేపల్లి,నవంబర్ 04(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని కల్మల్ చెరువులో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో 41 రోజుల పాటు నిర్వహించను న్న నిత్య అన్నదాన కార్యక్రమా న్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యంగా స్థలదాత, దేవ స్థానం శాశ్వత అధ్యక్షులు మీసా ల జాన్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా బొల్లగాని హుస్సేన్ గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా మీశాల జాన్ కుమార్ మాట్లాడు తూ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో ఆల యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల ను మరింత విస్తృతంగా నిర్వ హించాలనే సంకల్పంతో 41 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు,భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందిం చడం ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.నూతన కమిటీ చైర్మన్ బొల్లగాని హుస్సేన్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ బాధ్యతలు



అప్పగించిన అయ్యప్ప స్వాములకు కృతజ్ఞత లు తెలిపారు.ఆలయ అభివృద్ధి కి కమిటీ సభ్యులు,భక్తుల సహ కారంతో కృషి చేస్తానని,41 రోజు ల అన్నదాన కార్యక్రమాన్ని విజ యవంతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవస రమైన సౌకర్యాలు కల్పించేందు కు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అనంతరం అయ్యా ప్ప స్వామి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు,పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థలదాత మీశాల జాన్ కుమార్ చేతుల మీదుగా వినయ్ అయ్యగారు అభిషేకాలు జరిపించారు.ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్ గురుస్వామి, అనిల్ రెడ్డి గురుస్వామి,ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేతన్నకు అండగా ఎమ్మెల్యే కుంభం.. రూ.50 వేల సాయం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):



ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని అభయ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోచంపల్లి పట్టణానికి చెందిన నేత కార్మికుడు జోగు శ్రీనివాస్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. శ్రీనివాస్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేసి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి దసరా క్రీడా ఉత్సవాల బహుమతులు అందజేత

నార్కట్ పల్లి నవంబర్ 4 (ప్రజా జ్యోతి):



శ్రీకృష్ణ మ్యాక్స్ కో-ఆపరేటివ్ సొసైటీ, పినో పేమెంట్స్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి దసరా క్రీడాత్సవాల్లో విజేతగా నిలిచిన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామ సచివాలయంలో నగదు రూపకంలో, క్రికెట్ విజేత బ్రాహ్మణ వెల్లంల సుమన్ టీం, వాలీబాల్ విజేత నార్కట్పల్లి మంద రవి టీంకు కప్ లను అందజేశారు . అదేవిధంగా కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా క్రికెట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్ మాన్ లకు ప్రత్యేక నగదు బహుమతులను మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉషయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మ్యాక్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మరియు పి నో పేమెంట్స్ బ్యాంక్ ఎండి సోమనబోయిన శ్రీశైలం యాదవ్, గ్రామ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, చిరుమర్తి శివ శంకర్, ఆదర్శ యూత్ అధ్యక్షుడు నడి గోటి శ్రీనివాస్, సోమనబోయిన మహేష్, గంటే కంపు స్వామి, వీరిపోతుల శ్రీశైలం, శివ, వినోద్, మహమ్మద్ మోయిన్, కోటగిరి, వినోద్ కుమార్, శిరబోయిన శివ, అశ్రఫ్ పాల్గొన్నారు.

బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో...నవంబర్ 11 నుండి అయ్యప్ప ఆలయంలో

'మహా అన్నప్రసాద 'వితరణ

అయ్యప్ప, ఆంజనేయ,భవానీ శివ మాలధారులకు ఉచిత అన్నప్రసాద వితరణ

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):





మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో ప్రతి ఏటా అనవాయతీగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నవంబర్ 11 నుండి ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తెలిపారు. ఈ మేరకు బుధవారం గుడిపాటి నవీన్ కుమార్, దేశిడి శేఖర్ రెడ్డి లతో కలిసి ఆలయాన్నిదర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని, నవంబర్ 11వ తేదీ (బుధవారం) నుంచి మిర్యాలగూడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.నియోజకవర్గం లోని అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి,భవాని, శివమాలలు ధరించి దీక్షలో ఉన్న భక్తులకు ప్రతిరోజూ ఉచితంగా అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు.దైవభక్తితో దీక్ష చేపట్టిన స్వాముల కు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

-ఏవో ఋషేంద్రమణి

లక్ష్మీపురం లో రైతులకు అవగాహన

మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):



మిర్యాలగూడమండలం లోని లక్ష్మీపురం లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఋషేంద్ర మణి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం మరియు భూగర్భ జలాల కొరతను దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగు చేపట్టకుండా, పెసర్లు, మినుములు, నువ్వులు, ఆముదాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలనిసూచించారు.నీటి వనరులను సంరక్షించడంతో పాటు తక్కువ నీటితో సాగు చేసుకునేప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎ ఇ ఓ రూపావత్ పార్వతి రైతులు అవుల హనుమంత రెడ్డి,అవుల దేవేందర్ రెడ్డి,అవుల మల్లారెడ్డి,సర్పంచ్ మట్టపల్లి సైదులు, ఉప సర్పంచ్,అవుల బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
గురువారం 05 నవంబర్ 2026

బెల్ట్‌షాపులు మూసేయకుంటే చర్యలు తప్పవు.. వారం రోజుల్లో ఖాళీ చేయాలి!

- అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే మందుల సామేలు ఫైర్
- మూడేళ్లయినా రోడ్డు పనులు ఎందుకు పూర్తి కాలేదు?
- తప్పుడు సమాచారంతో తప్పించుకోవాలని చూస్తున్నారా?
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు
- ఎల్‌నినో ప్రభావం.. రైతులు ఆరుతడి పంటల వైపు మళ్లాలి





తుంగతుర్తి, నవంబర్ 4 (ప్రజా జ్యోతి):

ప్రజల ప్రాణాలను, పేద కుటుంబాల భవిష్యత్తును బెల్ట్‌షాపులు బలితీసుకుంటుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు..? మద్యం వ్యాపారుల ప్రయోజనాలే ముఖ్యమా..? గ్రామాల్లో బెల్ట్‌షాపులను వారం రోజుల్లోగా పూర్తిగా తొలగించాలి.. లేకుంటే చర్యలు తప్పవు! అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఎక్సైజ్ అధికారులకు తేల్చిచెప్పారు. బుధవారం 9వ తేదీ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చలపతి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సామెల్ హాజరై మాట్లాడారు.అభివృద్ధి పనుల పేరుతో కాలయాపన చేస్తూ, ప్రజాప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇస్తే సహించేది లేదని పంచాయతీరాజ్ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.తొలుత మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను శాలువాలతో సన్మానించిన అనంతరం గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులను నిలదీస్తూ తనదైన శైలిలో హెచ్చరికలు జారీ చేశారు.

వారం రోజుల్లో బెల్ట్‌షాపులు బంద్ చేయాలి!

మండలంలోని గ్రామాల్లో ఎన్ని బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయని ఎక్సైజ్ సీఐ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్‌షాపుల కారణంగా పేద కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, కుటుంబాలు చిన్నాభిన్నమై దీనస్థితిలోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వ్యసనం వల్ల గ్రామీణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారం రోజుల్లోగా మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులను పూర్తిగా తొలగించాలని అల్టిమేటం జారీ చేశారు. ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పీఆర్ డీఈపై ఎమ్మెల్యే ఫైర్.. మూడేళ్లలో ఏం చేశారు?

పంచాయతీరాజ్ శాఖ డీఈ లింగానాయక్ పనితీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల రూపాయల జీతాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా తాను ఫోన్ చేసినా స్పందించకుండా మిస్డ్ కాల్స్‌తో సరిపెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తుంగతుర్తి పరిధిలో తాను ఎమ్మెల్యేగా ఉన్న ఈ మూడేళ్లలో మీ పరిధిలో ఎక్కడెక్కడ ఏం అభివృద్ధి పనులు చేశారో స్పష్టంగా చెప్పాలని నిలదీశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

కొత్తగూడెం--గోరంట్ల రోడ్డు.. తప్పుడు సమాచారంపై ఆగ్రహం

కొత్తగూడెం--గోరంట్ల మధ్య రహదారి పరిస్థితి ఏమిటని మొదట ఏఈని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీనికి టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని ఏఈ సమాధానం ఇవ్వడంతో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలోనే టెండర్ ప్రక్రియ పూర్తయినప్పుడు మళ్లీ ఇప్పుడు టెండర్ ప్రక్రియ జరుగుతోందని ఏ విధంగా చెబుతున్నారని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా తప్పుడు సమాచారం ఇవ్వడం ఏమిటని నిలదీశారు. ప్రజలకు అవసరమైన రోడ్డు పనులను పూర్తి చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందో సమాధానం చెప్పాలని అధికారులను ప్రశ్నించారు.

తుంగతుర్తి--వెంపటి రోడ్డు ఎప్పుడు పూర్తి చేస్తారు?

తుంగతుర్తి--వెంపటి మధ్య రహదారి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. టెండర్ ప్రక్రియ జరుగుతోందని అధికారులు చెప్పడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, శంకుస్థాపన చేసి మూడేళ్లు గడుస్తున్నా రోడ్డు పనులు ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రారంభించిన పనులు కాగితాలకే పరిమితం కాకుండా త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకొని వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవసరమైన సూచనలు, ప్రత్యామ్నాయ పంటల వివరాలను అందించి అవగాహన కల్పించాలని కోరారు.

అధికారులకు ఎమ్మెల్యే హెచ్చరికలు.. అభివృద్ధికి జవాబుదారీతనం అవసరం!

మొత్తంగా మండల ప్రత్యేక సమావేశం అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే చేసిన ప్రశ్నలు, హెచ్చరికలతో వాడీవేడిగా సాగింది. ఒకవైపు గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్మూలనకు గడువు విధించడం, మరోవైపు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులపై అధికారులను నిలదీయడం చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకోవాలని చూస్తే సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఎంత ముఖ్యమో, వాటితో చేపట్టిన పనులను గడువులోగా పూర్తి చేయడం కూడా అంతే ముఖ్యమని ఈ సమావేశం ద్వారా అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు పంపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ దయానందం, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బికోజి, వివిధ గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

నకిరేకల్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం









నల్లగొండ నవంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్:ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తలెత్తే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ రంగానికి అండగా నిలిచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ విప్ వేముల వీరేశం మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధమవుతోందని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎల్ నినో పరిస్థితులకు ముఖ్యమంత్రే కారణమన్నట్లుగా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కృష్ణా జలాల ద్వారా తాగునీటి అవసరాల నిమిత్తం కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లోని చెరువులను నింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. కరోనా సంక్షోభానికి గత ప్రభుత్వం కారణం కానట్లే, ప్రస్తుత కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణం కాదని వ్యాఖ్యానించారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ప్రణాళికను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జీ రామ్ జీ పథకాన్ని సర్పంచులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొన్నప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల బోరు పంపులు ఉండగా, ప్రస్తుతం తెలంగాణలో వాటి సంఖ్య 37 లక్షలకు పెరిగిందని తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఎండల తీవ్రత పెరిగే కొద్దీ విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పరిమిత నీటితో ఏ పంట సాగు చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందో ఆలోచించి సాగు చేపట్టాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, శ్రీనివాస్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్, డీఆర్‌డీఓ వై. శేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల బలోపేతానికి కాంగ్రెస్ సర్కార్ కృషి...!

- ఎమ్మెల్యే బిఎల్ఆర్

జాలుబాయి తండాలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ





మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):

గ్రామాల్లో మౌలిక వసతుల సదుపాయాలు, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.బుధవారం మిర్యాలగూడ మండలం జాలుబాయి తండా గ్రామపంచాయ తీలో నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొబ్బరికాయ కొట్టి నూతన భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలు అందించేందుకు నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్, పంచాయతీరాజ్ డిఇ, ఏ ఇ, మాజీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, శంకర్ రెడ్డి, సర్పంచులు చిలక మురళి యాదవ్, జోసెఫ్, వోల్డాస్ సుజాత సురేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మంద సైదులు, కొటేష్ నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

- అడ్డమైన హామీలు, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది

- కేసీఆర్ నాయకత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

- కాంగ్రెస్ ప్రభుత్వంపై దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర విమర్శలు





దేవరకొండ, నవంబర్ 4, (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. బుధవారం పీఏ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోలిగోర్ల కొండల్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అడ్డమైన హామీలు, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు.రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం దోపిడీ పాలనకు పెద్దపీట వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ చేతుల్లో మోసపోయామని భావిస్తున్న ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని అన్నారు.గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. కేసీఆర్‌కు ఎప్పుడు ఓటు వేసి తిరిగి అధికారంలోకి తీసుకురావాలా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాబలాన్ని కాకుండా ధనబలాన్ని నమ్ముకుందని విమర్శించారు. యూత్ డిక్లరేషన్ పేరుతో విద్యార్థులు, నిరుద్యోగులు, యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, సర్పంచులు రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, రమావత్ కిషన్, బొడ్డుపల్లి మహేందర్, మద సుధాకర్ గౌడ్, తోటకూరి పరమేష్, పంగల కృష్ణారెడ్డి, దీపావత్ నరేందర్, తాళ్ల విష్ణు, రామావత్ శ్రీను, రామావత్ దామోదర్, లోకేష్, ఏడుకొండలు, పేర్ల రవి, నారాయణదాసు వెంకటయ్య, ధర్మపురం కోటేష్, నేనావత్ కృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పీఏ పల్లి గ్రామ వార్డు సభ్యులు చల్ల పద్మ అన్వేష్, బోలిగోర్ల రామయ్య, అరవింద్, సాయి, శివ, అఖిల్, గిరి తదితరులు ఉన్నారు.

నేషనల్ హిప్నాసిస్ అవార్డ్స్ - 2026 అందుకున్న డాక్టర్ ఆదే శ్రీనివాస్

మిర్యాలగూడ, నవంబర్ 04,(ప్రజాజ్యోతి):



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కు చెందిన డాక్టర్ ఆదె సత్యనారాయణ 'నేషనల్ హిప్నాసిస్ అవార్డ్స్ -- 2026 పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగంలో రెండు దశాబ్దాలకు పైగా విశేష సేవలందిస్తూ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం, మానసిక అవగాహన పెంపొందించేందుకు చేస్తున్న కృషికి గానూ హైదరాబాద్ కు చెందిన మైండ్ సపోర్ట్ హిప్నాసిస్ అండ్ కౌన్సిలింగ్ సంస్థ హైదరాబాద్ బిర్లా ఆడిటోరియం లోని భాస్కర ఆడిటోరియం లో ఎక్సలెన్స్ ఇన్ హైపనొథెరపీ -- నేషనల్ హైప్నోసిస్ అవార్డ్స్ -2026 పురస్కారం అందజేసింది . ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ ఎల్ పి , హిప్నాసిస్ ఆధారిత పద్ధతులు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రేరణాత్మక శిక్షణ ద్వారా వ్యక్తుల్లో ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, వ్యక్తిగత సామర్థ్యాల వికాసానికి చేస్తున్న కృషి ఈ పురస్కారానికి ప్రధాన కారణమని విద్య, పరిశోధన, శిక్షణ రంగాల్లో తన నిరంతర అభ్యసనం,సేవాభావానికి ఈ అవార్డు ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని అన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కుపాదం

- అక్రమ మద్యం విక్రయాల నివారణకు ముందస్తు చర్యలు -- 32 మందిపై బైండోవర్

చండూరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి):-

చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించడాన్ని అరికట్టేందుకు చండూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో బెల్ట్ షాపుల నిర్వహణకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, నిన్న, ఈరోజు కలిపి మొత్తం 32 మందిపై బైండోవర్ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం 17 మందిని చండూరు మండల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయించారు.ఈ సందర్భంగా చండూరు మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించినా, అనుమతులు లేకుండా మద్యం విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం విక్రయాలకు దూరంగా ఉండాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని చండూరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె. శివకుమార్ తెలిపారు.



ఎమ్మెల్సీ ఓటు హరత కలిగిన అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పేరేపు ఆనంద్

ఆలేరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

ఓటరు మహాశైలు ఈసారి బిజెపి అభ్యర్థి బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎమ్మెల్సీ ఓటు అర్హత కలిగిన అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పేరపు ఆనందు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడరూ. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకూరు శాంతిరెడ్డి, జిల్లా స్పోప్ పర్సన్ శంకర్, మండల కన్వీనర్ మంత్రి సాయి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పట్టణ కన్వీనర్ వడ్డెమాను నరేందర్, జిల్లా సెక్రెటరీ కామిటికారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం రాజు తదితరులు పాల్గొన్నారు.



నీటి సంరక్షణపై సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక చర్చ

- నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి..

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి: అధికారులు

దేవరకొండ,నవంబర్ 4, (ప్రజా జ్యోతి) :

నేరడుగొమ్ము మండల కేంద్రంలోని రైతు వేదికలో మూడవ మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని స్పెషల్ ఆఫీసర్, డీఎల్‌పీఓ జె.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎల్‌పీఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి మండల స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. మండలంలోని వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మునగాకు, మునగ పంట వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రైతులు మునగ సాగు చేపట్టేలా సర్పంచులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరితో నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

వ్యవసాయ శాఖ అధికారి యాదగిరి మాట్లాడుతూ.. మండలంలో నీటి ఎద్దడి కారణంగా వరి పంట ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలైన పెసర్లు, మినుములు, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు విద్యుత్‌ను పొదుపుగా



వినియోగించుకోవాలని సూచించారు. చాలామంది రైతులకు విద్యుత్ మీటర్లు లేవని, ఈ విషయంపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమైన చోట రైతులతో డీడీలు తీయించాలని సూచించారు. సోలార్ విద్యుత్ పరికరాలను సబ్సిడీపై పొందే అవకాశం ఉందని, రూ.50 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని వివరించారు.అలాగే వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకించే విధంగా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు.

తాగునీటి కొరతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందు బాటులో ఉన్న నీటి వనరులు జనవరి వరకు మాత్రమే సరిపడే అవకాశం ఉందని, ఆ తర్వాత తాగునీటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు నీటి ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ, తాగునీటిని జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు సూచించారు.

శాఖల వారీగా సమీక్ష..

అభివృద్ధి పనుల వేగవంతానికి సూచనలు

ఐకేపీ ఏపీఎం పురుషోత్తం మాట్లాడుతూ.. ఎస్సీ వర్గాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రూ.6 లక్షల సబ్సిడీతో రుణాలు మంజూరయ్యాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంజూరైన ఆరు వీవో భవనాల బిల్లింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖ ఎఫ్ఏసీ డీఈ రాజు నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల పరిధిలో మంజూరైన బిల్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు అవసరమైన సేవలను సకాలంలో అందించాలని, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఎల్‌పీఓ జె.శంకర్ నాయక్, ఎంపీడీవో బి.విజయ్ కుమార్ పాల్, తహసీల్దార్ ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, పంచాయతీరాజ్ శాఖ డీఈ ఎఫ్ఏసీ రాజు నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పులికంటి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శివానందం, శ్రీకాంత్, శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రసాయన పరిశ్రమలపై జిల్లా అధికారుల తనిఖీలు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):

మండలంలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల ప్రజలు రసాయన పరిశ్రమలపై చేసిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం జిల్లా స్థాయి అధికారుల బృందం ఆయా పరిశ్రమలను తనిఖీ చేసింది. కాలుష్య నియంత్రణ మండలి, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, భూగర్భ జల శాఖల అధికారులు పరిశ్రమలను పరిశీలించారు. గ్రామస్థుల ఫిర్యాదులపై స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.



నీటి వనరుల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకం!

- వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలి జల సంరక్షణ పనులకు రైతులు, ప్రజలు సహకరించాలి -- సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, నవంబర్04

ప్రజా జ్యోతి:

భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే జల సంరక్షణ చర్యలు చేపట్టాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ, జల సంరక్షణ పనులకు రైతులు, ప్రజలు అధిక ప్రాధాన్యతనిస్తూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో జల సంరక్షణ కుంట నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నందున ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో జల సంరక్షణ కుంటలు,



పంట కుంటలు, నీటి కుంటలు, బోరుబావుల రీఛార్జి పనులు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచుకోవచ్చని తెలిపారు.జల సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి రైతు, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి నీటి నిల్వ పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు జలీల్, వెంకన్న, శ్రీలేఖ, లింగయ్య, లక్ష్మి, సుజాత, కళ్యాణి, మాధవి, రజిని, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో ఉచిత శిక్షణలో ఉన్న పోలీసు ఉద్యోగ ఆశావహ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన

జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కె.నరసింహా.

- ఒత్తిడికి గురికాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలి.- ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించాలి.:

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.- కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి

- నిరంతర కృషితో సాధన చేస్తే అన్ని సాధ్యమే

- జిల్లా ఎస్పీ నరసింహ - 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్ పంపిణీ

కోదాడ టౌన్, నవంబర్ 04 (ప్రజా జ్యోతి):

కోదాడ: ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత ముందస్తు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందించడంలో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ







శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఈరోజు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారుల సమక్షంలో 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. జీవితంలో లక్ష్యం స్పష్టంగా ఉండాలని, గమ్యాన్ని చేరుకునేందుకు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమించాలని, పరీక్షల విషయంలో ఒత్తిడికి గురికావద్దని అన్నారు. చదవాల్సిన సబ్జెక్ట్ ఎంత ఉంది, పరీక్షకు అందుబాటులో ఉన్న సమయం ఎంత ఉందో ముందుగానే అంచనా వేసుకుని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నల సరళిపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. పరీక్ష సమయానికి సబ్జెక్టుపై కనీసం మూడుసార్లు రివిజన్ చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ రూపొందించిన ప్రణాళికతో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపక బృందం, ఫిజికల్ ఈవెంట్స్‌లో అనుభవం ఉన్న పోలీసు సిబ్బందితో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ శిక్షణను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అభ్యర్థులకు మంచి సబ్జెక్టుతో కూడిన 11 పుస్తకాల స్టడీ మెటీరియల్ అందించడం ద్వారా పరీక్షలకు మరింత మెరుగ్గా సిద్ధమయ్యే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. యువత విలాసాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని, నిత్యం సాధన చేస్తే అసాధ్యం అనేది ఉండదని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి భోజన, వసతి సౌకర్యాలతో ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ఒక యజ్ఞంలా కృషిచేసి ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్ల ప్రత్యేక పర్యవేక్షణతో ఎక్కువ మంది యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని



తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శిక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని అన్నారు. అభ్యర్థులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడలోనే శిక్షణ ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 400 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపికలో భాగంగా 1,400 మందికి పరీక్ష నిర్వహించి, ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేశామని తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందితో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఉచిత శిక్షణ అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన.. పోస్టర్ ఆవిష్కరణ..

ప్రస్తుత సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల గురించి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకోవాలని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారులతో కలిసి సైబర్ సెక్యూరిటీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు, శిక్షణ అందిస్తున్న పోలీసు సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

హాలియా అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు!

– బీఆర్ఎస్ విమర్శలకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఘాటు కౌంటర్
– 12 వార్డుల్లో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు.. 365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
– సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. పట్టణ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజకీయ విమర్శలకు స్వస్తి పలికి ప్రజలకు జరుగుతున్న మేలును గుర్తించాలని హితవు పలికారు.బుధవారం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గతంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రూ.15 కోట్ల నిధులతో 12 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే పట్టణంలోని అర్హులైన పేదలకు 365 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ 26 మంది మహిళలకు సున్నా వడ్డీపై బ్యాంకు రుణాలు మంజూరు చేయించామని, ఇందుకోసం రూ.75 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. హాలియా మున్సిపాలిటీని సోలార్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూ.6.32 కోట్ల వ్యయంతో మూడు వార్డుల్లోని 465 ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్లు, ఫిల్టర్ ప్లాంట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గత 20 ఏళ్లుగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతన స్మశానవాటిక నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పట్టణంలోని 5,807 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహాలక్ష్మి గ్యాస్ పథకం ద్వారా 2,736 మందికి సబ్సిడీ అందుతోందని వివరించారు. గృహజ్యోతి పథకం కింద 6,902 కుటుంబాలు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందుతున్నాయని పేర్కొన్నారు.విద్యారంగ అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని, తెలంగాణ డిజిటల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వ కళాశాల సమీపంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. రూ.7 కోట్ల వ్యయంతో పాఠశాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేసి సుమారు 250 మందికి శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ పరిధిలో చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టామని, దీని ద్వారా కరువు పరిస్థితుల్లోనూ పంటల సాగుకు నీటి వసతి కలుగుతోందని వివరించారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఎన్ఎస్పీ కాలువ పరిధిలోని వార్డుల్లో అభివృద్ధి పనులు, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నాలుగో వార్డులో విద్యుత్ వైర్లు, తాగునీటి పైప్‌లైన్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రోడ్ల నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు.హాలియా పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు, పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులే తమ పాలనకు నిదర్శనమని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం మానుకోవాలని, ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హాలియా అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,కుందూరు వెంకట్ రెడ్డి,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేవావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరీ రంజిత్,కోఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్, కొమ్మనబోయిన జయమ్మ తదితరులు పాల్గొన్నారు.









ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ.18 వేల గౌరవ వేతనం ఇవ్వాలి

20 ఏళ్లుగా సేవలందిస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అఖిలభారత కిసాన్ మహాసభల ప్రచారంలో

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్

నడిగూడెం, నవంబర్ 4,

ప్రజాజ్యోతి:



ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలకు రూ.18 వేల గౌరవ వేతనం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కీలక సేవలందిస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 47, 79 జీవోలను రద్దు చేసి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి వేతనాలను పెంచి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు వీరాంజనేయులు, ఎస్.కె. లతీఫ్ బాబు, సుధాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షురాలు పద్మ, కొరట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్, సీతారాం రెడ్డి, ఎస్.కె. మాసంబి తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. భవిష్యత్తుకు భరోసా!

- ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

- నీటి వృథాను అరికట్టి భూగర్భ జలాలను పెంపొందించాలి- మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి

హాలియా,నవంబర్4

(ప్రజా జ్యోతి)





ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే నీటి వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం హాలియాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ రీచార్జ్ పిట్స్) నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా నీటి పైపులైన్లు,ఇంటి నల్లాల వద్ద ఏర్పడే లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తద్వారా విలువైన తాగునీరు వృథా కాకుండా అరికట్టవచ్చని పేర్కొన్నారు.నీటి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. వర్షపు నీటిని సంరక్షించడం, నీటి వృథాను నివారించడం, వినియోగించిన నీటిని సాధ్యమైనంతవరకు పునర్వినియోగించుకోవడం వంటి పద్ధతులను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, స్థిరమైన నీటి నిర్వహణ విధానాలను పాటించినప్పుడే భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడగలమని వివరించారు.ప్రస్తుతం నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి ఇంటి నుంచి నీటి పొదుపు కార్యక్రమం ప్రారంభం కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములై సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి,వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలి

హాలియా,నవంబర్4(ప్రజా జ్యోతి)

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందికి గౌరవప్రదమైన వేతనాలు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం హాలిడే పట్టణంలోని వివిధ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందిని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తూ ఆర్థిక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత అనుభవం ఉన్నప్పటికీ కనీస స్థాయిలో వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యాలు ఉపాధ్యాయులను విద్యాసంస్థలో కీలక భాగస్వాములుగా గుర్తించాలని అన్నారు. గౌరవప్రదమైన వేతనం ఉద్యోగ భద్రత సెలవులు చట్టబద్రత ఉపాధ్యాయులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బంది తమ హక్కుల సాధన కొరకు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నరేష్ నాయక్, జిల్లా అధ్యక్షురాలు సరిత, నియోజకవర్గ ఉపాధ్యక్షులు శివ నాయక్,ప్రదీప్ నాయక్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీ షిరిడీ సాయిబాబా మందిర 25వ వార్షికోత్సవ వేడుకలు

నడిగూడెం, నవంబర్04, ప్రజాజ్యోతి:

స్థానిక శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో 25వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం బాబాకు మంగళస్నానం, సుప్రభాత సేవ, కాకడ హారతి, విఘ్నేశ్వర పూజ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం సాయి నామసంకీర్తన ప్రారంభించారు. 24 గంటల పాటు నిరంతరంగా కొనసాగిన సాయి నామసంకీర్తనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఏకాహం దాతలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం పంచామృత, ఫలరసాలతో బాబాకు అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్రనామ పూజలు, ఆధ్యాత్మిక సందేశాలు, సాయి సత్సంగం, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. తొలిరోజు వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ షిరిడీ సాయిబాబా మందిర సమితి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తీర్థప్రసాదాల పంపిణీతో తొలిరోజు కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతల కృష్ణయ్య, కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

భువనగిరి,నవంబర్ 4 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకో వడంతో,పాటు నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు.నూతన కార్యవర్గ అధ్యక్షులుగా దేవరకొండపోతులూరాచారిఉపాధ్యక్షులుగా కందుల అంజయ్య,ప్రధాన కార్యదర్శిగా తరణి వీరాచారి,అధికార ప్రతినిధిగా కొల్లోజు సోమ నరసింహ చారి కోశాధికారిగా జెల్లా జహంగీర్,ప్రచార కార్యదర్శిగా గుర్రం సంతోష్ కుమార్,సహాయ కార్యదర్శిగా బొడిగె లింగం గౌడ్ ఎన్నికయ్యారు.అదేవిధంగా అసోసియేషన్ సలహా



దారులుగా రావుల పల్లి బాలాచారి పుర్మ శ్రీశైలం,ఆడెపు రఘు రాములు,గుంటోజు శ్రీనివాసాచారి,తిప్పారపు మల్లేష్, తుడుం గణేష్‌లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు కళాకారులు అభినందనలు తెలిపారు.నూతన కార్యవర్గం జిల్లా కళాకారుల ఐక్యతకు,అభ్యున్నతికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. కళాకారుల హక్కుల పరిరక్షణతో పాటు జిల్లాలోని కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి తగిన గుర్తింపు తీసుకురావడంలో నూతన కార్యవర్గం కీలకపాత్ర పోషించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.కళాకారుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి సంఘం అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంటలపై సర్వే

బాధిత రైతులు వివరాలు నమోదు చేయించుకోవాలి

నాలుగు రెవెన్యూ పరిధుల రైతులకు వ్యవసాయ శాఖ సూచన

చివ్వెంల నవంబర్ 04(ప్రజాజ్యోతి):

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడి పంటలు ఎండిపోయిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేయనున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు.ఈ మేరకు ఐలాపురం, గాయంవారిగూడెం, కుడకుడ, బీబీగూడెం రెవెన్యూ పరిధుల్లో భూములు కలిగి ఉండి,నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయిన రైతులు తమ వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులు వెంటనే 9618338825 నంబర్‌కు ఫోన్ చేసి తమ పేరు,భూమి వివరాలు,ఎండిపోయిన పంటకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

రామన్నపేట నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సురేష్ రెడ్డి అధికారికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ రికార్డులను,





తరగతుల నిర్వహణను ఆయన పరిశీలించారు.అనంతరం, జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు నమోదు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ ని, అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపేందుకు కేర్‌టేకర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ తో పాటు అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి, పున్నారావు, మాలె వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహారావు, అశోక్ కుమార్, శ్రీకాంత్, నగేష్, అశోక్ రెడ్డి, ఉపేందర్ రావు, నిర్మల, కవిత, రాజేశ్వరి, ఉమారాణి, కరుణ, నాగమణి, పరశురాములు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మనం చేసే సహాయమే.. రేపటి మనకు అండ!

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 04 (ప్రజాజ్యోతి)

మనిషి జీవితంలో డబ్బు, ఆస్తిపాస్తుల కంటే మానవత్వం, మంచితనం ఎంతో గొప్పవి. ఇతరులకు కష్టసమయంలో చేసే చిన్న సహాయం కూడా వారి జీవితంలో ఎంతో విలువైనదిగా నిలుస్తుంది. సహాయం చేయడానికి గొప్ప ధనవంతులే కావాల్సిన అవసరం లేదు.. మంచి మనసు ఉంటే చాలు.నేడు మనం ఒకరికి ఆపదలో అండగా నిలిస్తే, రేపు మనకు కష్టం వచ్చినప్పుడు మరొకరు తోడుగా నిలిచే అవకాశం ఉంటుంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, అనారోగ్యంతో బాధపడేవారికి ఆర్థిక సాయం చేయడం, ఆపదలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం.. ఇలా మనకు చేతనైనంతలో చేసే ప్రతి సహాయం సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తుంది.ప్రస్తుత సమాజంలో చాలామంది తమ పనులు, అవసరాలకే పరిమితమవుతూ పక్కవారి కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇతరుల బాధను తమ బాధగా భావించి స్పందించే మనసులు ఎంతో అవసరం. మనం చేసే సహాయానికి ప్రతిఫలం ఆశించకూడదు. ఎందుకంటే మనం చేసిన మంచి ఎప్పటికీ వృథా కాదు. అది ఏదో ఒక రూపంలో మనకు తిరిగి రావచ్చు.ఆస్తులు, అంతస్తులు, హోదాలు శాశ్వతం కావు. కానీ మనం చేసిన మంచి పనులు, ఆపదలో ఆదుకున్న సందర్భాలు మాత్రం ఇతరుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అందుకే ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి మానవత్వానికి విలువనిస్తూ, తోటి మనిషికి అండగా నిలవాలి.మనం చేసే సహాయం చిన్నదైనా.. ఎదుటివారికి అది కొండంత ధైర్యం. నేడు మనం అందించే చేయూత.. రేపు మనకు అండగా నిలవవచ్చు. ఆలోచించు మిత్రమా..



కృష్ణా జలాలతో చెరువులకు జలకళ.. ఎమ్మెల్యే వీరేశంకు కృతజ్ఞతలు

నల్లగొండ నవంబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: వర్షాభావ పరిస్థితులతో చెరువులు, కుంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కృషితో కృష్ణా జలాలు నియోజకవర్గానికి చేరా యని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నారు. కృష్ణా జలాలతో చెరువులు, కుంటలు నిండుతున్న నేపథ్యంలో నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట చెరువు అలుగు వద్ద గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలు, కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశంకు నియోజకవర్గ ప్రజలు, రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం

ఆలేరు నవంబర్ 4 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 6 వ వార్డు బహుదూర్ పేటలో పర్ష భవాని మహేష్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఎజాస్, పిఎసిఎస్ డైరెక్టర్ వట్టిపల్లి శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, గౌర్ల కాపర్ల సంఘం అధ్యక్షులు వట్టిపల్లి లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు పల్లె మహేష్, కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి వెంకటేష్, మహేష్ భాస్కర్ ,సాయినాథ్ ,పర్ష నరేష్, పవన్ ,రంజిత్ ,బాలకృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.



